నమస్తే తెలంగాణ
నిపుణ II
Guide to Excellence
www.ntnews.com,
www.facebook.com/ntnipuna
పోటీపరీక్షల ప్రత్యేకం
గురువారం 2 నవంబర్ 2023

మానవ చెవి వినగలిగే పౌనఃపున్య సామర్థ్యం ఎంత?
16-40,000Hz

మినిమేటా వ్యాధిని మొదటిసారిగా ఏ దేశంలో గుర్తించారు?
జపాన్

తాగే నీటిలో ఫ్లోరిన్ గాఢత ఎంత కంటే ఎక్కువగా ఉంటే పిల్లల్లో దంత క్షయం కలుగుతుంది?
1.5ppm

# వ్యక్తిగత స్వేచ్ఛకు రక్షణ కవచమని దేన్ని పేర్కొంటారు?

## గ్రూప్స్/డీఎస్సీ ప్రత్యేకం
## పాలిటీ

1. ప్రధానమంత్రితో కలిపి మొత్తం మంత్రుల సంఖ్య మొత్తం లోక్‌సభ సభ్యుల సంఖ్యలో 15 శాతానికి మించకుండా ఉండాలని నిబంధన తెచ్చిన రాజ్యాంగ సవరణ ఏది?
 1. 42వ రాజ్యాంగ సవరణ చట్టం 1976
 2. 44వ రాజ్యాంగ సవరణ చట్టం 1978
 3. 99 వ రాజ్యాంగ సవరణ చట్టం 2015
 4. 91 వ రాజ్యాంగ సవరణ చట్టం 2003
2. నేషనల్ క్యాపిటల్ టెరిటరీ ఆఫ్ ఢిల్లీలో రాజ్యాంగ ప్రక్రియ విఫలమైతే తీసుకోవలసిన చర్యలను ఏ రాజ్యాంగ అధికరణ తెలుపుతుంది?
 1. 239 అధికరణ
 2. 239A అధికరణ
 3. 239B అధికరణ
 4. 239AB అధికరణ
3. ఏదైనా రాష్ట్రానికి సంబంధించిన రైల్వే ఆస్తులను పరిరక్షించినందుకు కేంద్రం చెల్లించాల్సిన మొత్తం విషయంలో వివాదం తలెత్తినప్పుడు ఆ వివాద పరిష్కారానికి మధ్యవర్తిని ఎవరు నియమిస్తారు?
 1. రాష్ట్ర ముఖ్యమంత్రి/సంబంధిత హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి
 2. భారత రాష్ట్రపతి/రాష్ట్ర గవర్నర్
 3. భారత ప్రధానమంత్రి
 4. భారత ప్రధాన న్యాయమూర్తి
4. కింది వాటిలో ఏది భారత పౌరుల ప్రాథమిక విధి కాదు?
 1. భారత పౌరులు ప్రైవేట్ ఆస్తులను రక్షించడం
 2. భారతదేశ ఐక్యత, సమగ్రతను పరిరక్షించడం
 3. మానవత్వాన్ని పెంపొందించడం
 4. దేశాన్ని రక్షించడం
5. అంతర్జాతీయ శాంతిని, న్యాయాన్ని భద్రతను పెంపొందించడం గురించి తెలియజేసే రాజ్యాంగ ప్రకరణ ఏది?
 1. 50వ రాజ్యాంగ ప్రకరణ
 2. 51వ రాజ్యాంగ ప్రకరణ
 3. 49వ రాజ్యాంగ ప్రకరణ
 4. 40వ రాజ్యాంగ ప్రకరణ
6. నిరుద్యోగం వృద్ధాప్యం, అంగవైకల్యం వంటి ప్రమాదాల బారినపడ్డ వారికి పని హక్కు విద్యా ప్రభుత్వ సహాయం అందజేయాలని తెలియజేసే రాజ్యాంగ ప్రకరణ ఏది?
 1. 40వ రాజ్యాంగ ప్రకరణ
 2. 41 వ రాజ్యాంగ ప్రకరణ
 3. 42వ రాజ్యాంగ ప్రకరణ
 4. 43వ రాజ్యాంగ ప్రకరణ
7. 14 సంవత్సరాల లోపు పిల్లలందరికీ ఉచిత నిర్బంధ విద్య అందించాలని తెలియజేసే రాజ్యాంగ ప్రకరణ ఏది?
 1. 42వ రాజ్యాంగ ప్రకరణ
 2. 43వ రాజ్యాంగ ప్రకరణ
 3. 44వ రాజ్యాంగ ప్రకరణ
 4. 45వ రాజ్యాంగ ప్రకరణ
8. లోక్‌సభ రాజ్యసభకు మంత్రి మండలికి, రాష్ట్రపతికి మధ్య సంధానకర్తగా వ్యవహరించే వారు?
 1. భారత ప్రధాన మంత్రి
 2. లోక్‌సభ స్పీకర్
 3. సుప్రీంకోర్టు
 4. అటార్నీ జనరల్
9. ప్రాథమిక హక్కుల కేసుగా కింది వాటిలో దేన్ని పరిగణిస్తారు?
 1. గోలక్‌నాథ్ కేసు
 2. మేనకా గాంధీ కేసు
 3. కేశవానంద భారతి కేసు
 4. ఉన్నికృష్ణన్ కేసు
10. భారత రాజ్యాంగంలో ప్రాథమిక హక్కులను పొందుపరచాలని సూచించిన కమిటీలు?
 1. మోతిలాల్ నెహ్రూ కమిటీ -1928
 2. కరాచీలో జరిగిన భారత జాతీయ కాంగ్రెస్ -1931
 3. తేజ్ బహదూర్ కమిటీ -1945
 4. పైవన్నీ సరైనవే
11. భారతీయులే స్వయంగా తమ రాజ్యాంగాన్ని రూపొందించుకోవాలని చెప్పిన మొదటి వ్యక్తి ఎవరు?
 1. మానవేంద్రనాథ్ రాయ్
 2. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్
 3. మహాత్మా గాంధీ
 4. డాక్టర్ బాబు రాజేంద్రప్రసాద్
12. మండల్ కమిషన్ గుర్తించిన వెనుకబడిన కులాల సంఖ్య?
 1. 3743 2. 3744
 3. 3721 4. 3434
13. కింది వారిలో ఒక బిల్లు ఆర్థిక బిల్లు అవునా.. కాదా.. అని ధ్రువీకరించే అధికారం ఎవరికి ఉంటుంది?
 1. భారత ఉపరాష్ట్రపతి
 2. భారత ప్రధాన మంత్రి
 3. మంత్రి మండలి
 4. లోక్‌సభ స్పీకర్
14. రాజ్యాంగంలోని 81వ అధికరణం ప్రకారం లోక్‌సభ సభ్యుల నిర్మాణానికి సంబంధించి సరైనది గుర్తించండి.
 1. లోక్‌సభలో గరిష్ఠ సభ్యుల సంఖ్య 552
 2. 530 సీట్లకు మించకుండా రాష్ట్రాల నుంచి ఎన్నికవుతారు. 20 సీట్లకు కేంద్రపాలిత ప్రాంతాల నుంచి ఎన్నికవుతారు
 3. 331వ అధికరణ ప్రకారం భారత రాష్ట్రపతి ఇద్దరు ఆంగ్లో ఇండియన్లను నామినేట్ చేస్తారు
 4. పైవన్నీ సరైనవే
15. భారతదేశంలో ప్రాథమిక హక్కుల రక్షకుడు ఎవరు?
 1. భారత రాష్ట్రపతి
 2. భారత ప్రధానమంత్రి
 3. సుప్రీంకోర్టు, హైకోర్టులు
 4. భారత పార్లమెంట్
16. కింది వారిలో భారత రాష్ట్రపతిని ఎన్నుకునే ఎన్నికల గణంలో భాగం కాని వారు?
 1. ఎన్నికైన లోక్‌సభ సభ్యులు
 2. ఎన్నికైన రాష్ట్రాల శాసనసభ సభ్యులు
 3. ఎన్నికైన రాజ్యసభ సభ్యులు
 4. ఎన్నికైన రాష్ట్రాల శాసనమండలి సభ్యులు
17. భారత రాజ్యాంగంలో ఆర్టికల్ 43B అనేది కింది వాటిలో దేనికి సంబంధించింది?
 1. సహకార సంఘాలను ప్రోత్సహించటం
 2. పరిశ్రమల యాజమాన్యంలో శ్రామికుల భాగస్వామ్యం
 3. ఉమ్మడి పౌరస్మృతి
 4. అందరికీ విద్య
18. కాగ్ గురించి తెలియజేసే ఆర్టికల్ ఏది?
 1. ఆర్టికల్ 147 2. ఆర్టికల్ 148
 3. ఆర్టికల్ 149 4. ఆర్టికల్ 150
19. పంచాయతీరాజ్ సంస్థల్లో షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలకు రిజర్వేషన్ కల్పించే రాజ్యాంగ ప్రకరణ ఏది?
 1. రాజ్యాంగ ప్రకరణ 243బి
 2. రాజ్యాంగ ప్రకరణ 243సి
 3. రాజ్యాంగ ప్రకరణ 243డి
 4. రాజ్యాంగ ప్రకరణ 263ఇ

Knowledge Glow




20. భారత రాష్ట్రపతి దేని ఆధారంగా క్షమాభిక్ష ప్రసాదించే అధికారాన్ని వినియోగించుకుంటాడు?
 1. తనకు తానుగా
 2. న్యాయ అభిప్రాయం ఆధారంగా
 3. శాసనం ఆధారంగా
 4. మంత్రి మండలి సలహా పై
21. భారత అటార్నీ జనరల్‌కు సంబంధించి కింది వాటిలో సరైన అంశం ఏది?
 1. పార్లమెంట్ ఉభయ సభల్లో పాల్గొని మాట్లాడే హక్కు అటార్నీ జనరల్‌కు ఉంటుంది
 2. అటార్నీ జనరల్ రాష్ట్రపతి విశ్వాసం మేరకు పదవిలో కొనసాగుతాడు
 3. అటార్నీ జనరల్ భారతదేశంలో ప్రధాన న్యాయ అధికారి
 4. పైవన్నీ సరైనవే
22. ఏ రాజ్యాంగ సవరణ ప్రకారం ఒక రాజకీయ పార్టీ ఇంకొక పార్టీలో విలీనం కావాలంటే కనీసం ఆ శాసనసభ పక్షంలోని 2/3వ వంతు శాసన సభ్యులు ఆమోదం తెలపాలి?
 1. 91వ రాజ్యాంగ సవరణ
 2. 92వ రాజ్యాంగ సవరణ
 3. 93వ రాజ్యాంగ సవరణ
 4. 94వ రాజ్యాంగ సవరణ
23. భారత రాజ్యాంగంలోని ఏ ఆర్టికల్ ప్రకారం ప్రైవేట్, ప్రభుత్వ సహాయం అందని విద్యా సంస్థల్లో ప్రవేశానికి రిజర్వేషన్లు పొందుపరిచారు?
 1. ఆర్టికల్ 15(3) 2. ఆర్టికల్ 15(5)
 3. ఆర్టికల్ 15 (4) 4. ఆర్టికల్ 14
24 ఒక నూతన రాష్ట్రాన్ని ఏర్పాటు చేయడానికి నిర్దేశించిన బిల్లును పార్లమెంట్‌లో ప్రవేశపెట్టే విధానం?
 1. ఉపరాష్ట్రపతి సిఫారసు
 2. భారత రాష్ట్రపతి సిఫారసు
 3. రాష్ట్ర గవర్నర్ సిఫారసు
 4. భారత ప్రధానమంత్రి సిఫారసు
25. భారత రాజ్యాంగంలోని ఏ నిబంధన ప్రకారం ప్రభుత్వం మత్తు పానీయాల వినియోగంపై నిషేధం విధించవచ్చు?
 1. రాజ్యాంగ నిబంధన 41
 2. రాజ్యాంగ నిబంధన 42
 3. రాజ్యాంగ నిబంధన 46
 4. రాజ్యాంగ నిబంధన 47
26. మౌలిక రాజ్యాంగంలో గ్రామ పంచాయతీల ఏర్పాటు అనేది ఎందులో అంతర్భాగంగా ఉంది?
 1. ప్రాథమిక విధుల్లో అంతర్భాగం
 2. రాజ్యాంగ ప్రవేశికలో అంతర్భాగం
 3. ప్రాథమిక హక్కుల్లో అంతర్భాగం
 4. ఆదేశిక సూత్రాల్లో అంతర్భాగం
27. లోకాయుక్తను ఎవరు తొలగిస్తారు?
 1. రాష్ట్ర ముఖ్యమంత్రి
 2. రాష్ట్ర గవర్నర్
 3. హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి
 4. భారత రాష్ట్రపతి
28. భారత రాజ్యాంగంలో హెబియస్ కార్పస్ అనే రిట్‌ను జారీ చేసే అధికారం ఎవరికి ఉంటుంది?
 1. సుప్రీంకోర్టు 2. హైకోర్టు
 3. సుప్రీంకోర్టు, హైకోర్టు
 4. భారత రాష్ట్రపతి
29. పంచాయతీరాజ్ వ్యవస్థను గ్రామీణ గణతంత్రంతో ఎవరు పోల్చారు?
 1. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్
 2. మహాత్మా గాంధీ
 3. నెహ్రూ 4. లార్డ్ రిప్పన్
30. జాతీయ మైనారిటీ కమిషన్ చట్టాన్ని ఏ సంవత్సరంలో రూపొందించారు?
 1. 1990 2. 2000
 3. 1994 4. 1992
31 సమాన పనికి సమాన వేతనం అనేది?
 1. ప్రాథమిక విధి
 2. ప్రాథమిక హక్కు
 3. ఆదేశిక సూత్రం
 4. రాజ్యాంగపరమైన హక్కు
32. ఒక హైకోర్టు నుంచి మరొక హైకోర్టుకు న్యాయమూర్తులను బదిలీ చేసే అధికారం ఎవరికి ఉంటుంది?
 1. భారత ప్రధాన న్యాయమూర్తి
 2. భారత న్యాయశాఖ మంత్రి
 3. భారత రాష్ట్రపతి
 4. కేంద్ర మంత్రిమండలి
33. 19వ రాజ్యాంగ అధికరణలో ప్రత్యేకించి పొందుపరచని అంశం ఏది?
 1. స్వేచ్ఛగా సంచరించడం
 2. పత్రికా స్వేచ్ఛ
 3. స్వేచ్ఛగా భావవ్యక్తీకరణ
 4. ఆయుధాలు లేకుండా శాంతియుతంగా స్వేచ్ఛగా సమావేశం కావడం
34. ఏ రాజ్యాంగ సవరణ చట్టం ద్వారా సహకార సంఘాలకు రాజ్యాంగబద్ధత కల్పిస్తూ భారత రాజ్యాంగంలోని 9బి భాగంలో చేర్చారు?
 1. 95 వ రాజ్యాంగ సవరణ చట్టం
 2. 96వ రాజ్యాంగ సవరణ చట్టం
 3. 97వ రాజ్యాంగ సవరణ చట్టం
 4. 98 వ రాజ్యాంగ సవరణ చట్టం
35. కింది వాటిలో సరికానిది ఏది?
 1. 42వ రాజ్యాంగ సవరణ– 'మినీ రాజ్యాంగం'
 2. 44వ రాజ్యాంగ సవరణ – ఆస్తి హక్కును ప్రాథమిక హక్కుల జాబితా నుంచి తొలగించడం
 3. 36వ రాజ్యాంగ సవరణ– సిక్కింకు పూర్తి స్థాయి రాష్ట్ర హోదా కల్పించడం
 4. 44వ రాజ్యాంగ సవరణ – ఎస్సీ ఎస్టీల రిజర్వేషన్లు పార్లమెంట్, శాసనసభల్లో పెంపు
36. కింది వాటిలో సరికానిది ఏది?
 1. ఆర్టికల్ 243(ఇ)–గ్రామ పంచాయతీల పదవీకాలం
 2. ఆర్టికల్ 243(ఎఫ్)– గ్రామ పంచాయతీల రిజర్వేషన్
 3. ఆర్టికల్ 243(జి)– గ్రామ పంచాయతీ అధికారాలు విధులు
 4. ఆర్టికల్ 243(హెచ్)– గ్రామ పంచాయతీ ఆదాయ మార్గాలు
37. రాజ్యాంగ ప్రవేశికను 'పొలిటికల్ హారోస్కోప్' అని ఎవరు వ్యాఖ్యానించారు?
 1. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్
 2. కేఎం మున్షి
 3. మహావీర్ త్యాగి
 4. డాక్టర్ బాబు రాజేంద్రప్రసాద్
38. కింది వాటిలో సరికానిది?
 1. గవర్నర్ నియామకం– కెనడా రాజ్యాంగం
 2. రిపబ్లిక్ పద్ధతి– ఫ్రాన్స్ రాజ్యాంగం
 3. రాజ్యాంగ సవరణ పద్ధతి– జపాన్ రాజ్యాంగం
 4. ప్రాథమిక హక్కులను రద్దు చేసే అధికారం– జర్మనీ రాజ్యాంగం
39. వ్యక్తిగత స్వేచ్ఛకు రక్షణ కవచమని కింది వాటిలో దేన్ని పేర్కొంటారు?
 1. మాండమస్ 2. కోవారెంటో
 3. హెబియస్ కార్పస్ 4. ఇంజక్షన్
40. భారత రాజ్యాంగంలోని ఏ ఆర్టికల్‌లో వికలాంగుల సంక్షేమం గురించి పేర్కొన్నారు?
 1. 41వ ఆర్టికల్ 2. 42వ ఆర్టికల్
 3. 43వ ఆర్టికల్ 4. 44వ ఆర్టికల్
41. కింది వాటిలో సరికానిది ఏది?
 1. రాబర్ట్ ఓవెన్– సహకార ఉద్యమ పిత
 2. MS.స్వామినాథన్– భారతదేశ హరిత విప్లవ పిత
 3. లార్డ్ రిప్పన్– స్థానిక ప్రభుత్వ పిత
 4. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్– పంచాయతీరాజ్ పిత
42. కేంద్ర మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రిగా ఉంటూ దేశవ్యాప్తంగా నవోదయ విద్యాలయాల ఏర్పాటుకు కృషిచేసింది ఎవరు?
 1. పీవీ నరసింహారావు
 2. స్మృతి ఇరానీ
 3. అర్జున్ సింగ్
 4. గులాం నబి ఆజాద్
43. కింది వాటిలో సరికానిది?
 1. సివిల్ ప్రొసీజర్ కోడ్ 1859
 2. ఇండియన్ పీనల్ కోడ్ 1860
 3. క్రిమినల్ ప్రొసీజర్ కోడ్ 861
 4. పైవన్నీ సరైనవి

### సమాధానాలు

| | | | |
|---|---|---|---|
| 1-4, | 2-4, | 3-4, | 4-1, |
| 5-2, | 6-2, | 7-4, | 8-2, |
| 9-3, | 10-4, | 11-1, | 12-1, |
| 13-4, | 14-4, | 15-3, | 16-4, |
| 17-1, | 18-2, | 19-3, | 20-4, |
| 21-4, | 22-1, | 23-2, | 24-2, |
| 25-4, | 26-4, | 27-2, | 28-3, |
| 29-2, | 30-4, | 31-3, | 32-3, |
| 33-2, | 34-3, | 35-4, | 36-2, |
| 37-2, | 38-3, | 39-3, | 40-1, |
| 41-4, | 42-1, | 43-4 | |

సరేష్ జాటోత్
లెక్చరర్
సిద్ధార్థ డిగ్రీ, పీజీ కళాశాల
నల్లగొండ.
8247887267

